177) సామంతం

ప॥ ఊరకైతే నిన్ను గాన మొకకారణాన గాని । వూరిజీవులము నీవు పురుషోత్తముడవు ॥

**************************************************************************************************



**************************************************************************************************

చ॥ అసురలు భువి బుట్టుటది వుపకారమే । అసురలు బాధింతు రమరులను ।
పొసగ వారికిగాను పూనుకవచ్చి నీవు । వసుధ జనించితేను వడి నిన్ను గందుము ॥

చ॥ అడరి ధర్మము చెడి యధర్మమైనా మేలు । వెడగుమునులు విన్నవింతురు నీకు ।
తడవి ధర్మము నిల్ప ధరణి బుట్టుదు నీవు । బడి నిన్ను సేవించి బ్రదుకుదు మపుడే ॥

చ॥ నీకంటే మాకు జూడ నీదాసులే మేలు । పైకొని వారున్నచోట బాయకుందువు ।
చేకొని శ్రీవేంకటేశ చెప్పగానే వారిచేత । నీకథలు విని విని నే మీడేరితిమి ॥